# 17.Vivekananda Jayanthi






# ఘనంగా వివేకానంద జయంతి

**నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే:** స్వామి వివేకానంద జయంతిని పట్టణంలో నిర్వహించారు. అఖిలభారత విద్యార్థి పరిషత్ కార్యాలయంలో సంఘం నేతలు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కన్వీనర్ శివగణేష్ మాట్లాడుతూ వివేకానందుని మహోన్నత వ్యక్తిత్వం యువతకు ఆదర్శప్రాయమన్నారు. కార్యవర్గ సభ్యులు అజయ్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపల్, విద్యార్థులు

**కళాశాలలో..:** ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాలలోని వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యదర్శి కరీమ్‌మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, ప్రిన్సిపల్ డాక్టర్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తిరుమల ఇంజినీరింగ్ కళాశాలల్లో ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి నగదు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై. వి. నారాయణ, విభాగాధిపతులు పాల్గొన్నారు.